


# ప్రజలు పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి



## లక్షకుంకుమార్చనలో ఎమ్మెల్యే భూమన, మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి,మార్చి 11ప్రభాతవార్త:
తిరుపతితాతయ్యగుంటగంగమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు పరిపూర్ణఆరోగ్యంతో ఉండాలని, ప్రతి ఒక్కరికీ గంగమ్మ కరుణాకటాక్షాలుకలగాలని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలకమేయర్ డాక్టర్ ఆర్.శిరీష ఆకాంక్షించారు. గంగమ్మ ఆలయంలో జరుగుతున్న మూడురోజుల లక్షకుంకుమార్చనలో రెండవరోజు శనివారం ఉదయం తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, వైసిపి నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ ఎం.మునికృష్ణయ్య,600మంది భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి కుంకుమార్చనసేవలో సేవలో పాల్గొన్న భక్తులకు మహాలక్ష్మిఅమ్మవారి డాలరు, పసుపుదారం, కండువా, జాకెట్టు,లడ్డు, టెంకాయ, తాంబూళం, గాజులు, పసుపుకుంకుమ అందజేశారు.

## కన్నుల పండువగా గణనాధుని స్వర్ణ రథోత్సవం



స్వర్ణరథంపై ఊరేగుతున్న గణనాధుడు

కాణిపాకం, మార్చి 11 ప్రభాతవార్త:
కాణిపాకం వరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో శనివారం రాత్రి సిద్ది బుద్ది సమేతుడైన గణనాధుడు స్వర్ణరథంపై ఆలయ మాడా వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ప్రతి నెలా పౌర్ణమి అనంతరం సంకట హర చతుర్థి రోజున స్వామివారికి స్వర్ణరథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు ఆలయంలో స్వామివారికి ఉదయం, సాయంత్రం వేళల్లో సంకటహర చతుర్థి వ్రతంను ఘనంగా నిర్వహించగా... సాయంత్రం స్వామివారికి స్వర్ణ రథోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిద్ది, బుద్ది సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి సర్వాంగ సుందర ంగా అలంకరించి వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం మిరమిట్లు గొలుపుతున్న స్వర్ణరథంపై వుంచి మరోమారు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల గణేష్ నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ మాడా వీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, అర్చకులు, వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ఏ ఎన్నికైనా విజయం వైసీపీదే
- మంత్రి రోజా



నగరి, మార్చి 11 ప్రభాతవార్త:
ఏ ఎన్నికైనా విజయం వైసీపీదే అన్న ఉత్సాహంతో నాయకులు, కార్యకర్తలు పని చేయాలని మంత్రి రోజా అన్నారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలతో ఆమె సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్రాన్ని 16 మంది ముఖ్యమంత్రులు పాలిస్తే జగనన్న చేసిన విధంగా అభివృద్ధి, సంక్షేమం ఎవరూ చేయలేదన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పారిశ్రామిక దిగ్గజాలే జగన్మోహన్‌రెడ్డిపై ఉన్న నమ్మకంతో రాష్ట్రంలోపెట్టుబడులు పెట్టడానికి వచ్చామని అనడం ఆయన సుపరిపాలనకు నిదర్శనమన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన అభ్యర్థులే అన్ని ఎన్నికల్లో గెలిపించుకోవాలని, అప్పుడే అభివృద్ధి క్షేత్ర స్థాయి వరకు వెళుతుందన్నారు. ఈ అంశాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలియజేయాలన్నారు. ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని, గత పాలనలో ఏం చేశారు, ప్రస్తుతం ఏం చేస్తున్నారు అన్నది వారు పసిగడుతున్నారని ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారు అందించే ఆదరణతో విజయ ఢంకా మోగించడం కాయమన్నారు. ప్రతి వార్డు, ప్రతి గ్రామంలోపార్టీనాయకులు ఆ ప్రాంతానికి చెందిన ఓట్లు తప్పిపోకుండా వారు ఓటే వేసేలా బాధ్యతలు స్వీకరించాలన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో పాల్గొనే వారు విద్యావంతులు ఆలోచనా పరులన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని టీచర్స్ ఎమ్మెల్సీగా పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించే బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. సమావేశంలో నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర కమిటీ డైరెక్టర్లు, మున్సిపల్ ఛైర్మన్‌లు, వైస్ ఛైర్మన్‌లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

**రేపు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్**

**16వ తేదీ ఓట్ల లెక్కింపు : ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరినారాయణన్**



చిత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త:
ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరినారాయణన్ అన్నారు. సోమవారం జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరినారాయణన్ జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, డిఆర్ఓ రాజశేఖర్‌లతో కలిసి కలెక్టరేట్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవగాహన నిమిత్తం ఒక బోర్డును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఆదివారం చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగరి ఆర్డీఓల పరిధిలో ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు వినియోగించుకొనే వారు తప్పనిసరిగా ఏదేని ఒక గుర్తింపు కార్డును పోలింగ్ బూత్‌కు తీసుకెళ్ళాల్సి వుంటుందన్నారు. ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, పాస్‌పోర్ట్, పట్టాదారు పాసుపుస్తకం, ప్రభుత్వ ... అయితే ఆ శాఖకు సంబంధించిన గుర్తింపు కార్డుల్లో ఏదేని ఒకటి పోలింగ్ బూత్‌కు తీసుకెళ్ళి ఓటు హక్కును వినియోగించుకోవచ్చునన్నారు. సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలకు సంబంధింధి ఈ నెల 16వ తేదీ ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చిత్తూరు ఆర్‌విఎస్ లా కళాశాల, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఆర్‌విఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో వుంటుందన్నారు. ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 3,81,181 ఓట్లు వుండగా ఇందులో 2,45,866 పురుష ఓటర్లు, 1,35,284 మహిళా ఓటర్లు, 31 మంది ఇతర ఓటర్లు వున్నారని వీరి కోసం 453 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 27,694 మంది ఓటర్లు వుండగా ఇందులో 16,825 మంది పురుషులు, 10,869 మంది మహిళలు వున్నారని వీరి కోసం 176 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## శ్రీహరికోటలో సిఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



షార్‌లో సిఐఎస్ఎఫ్ దళాల విన్యాసం, భళ్లే భళ్లే నృత్యాలతో సిఐఎస్ఎఫ్ సిబ్బంది

శ్రీహరికోట (తడ), మార్చి 11 ప్రభాతవార్త
అత్యంత భద్రత ప్రదేశమైన శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కేంద్ర పారిశ్రామిక భద్రత దళాలు తమ భళ్లే భళ్లే నృత్యాలతో సంబరాలు జరుపుకున్నారు. సిఐఎస్ఎఫ్ నాల్గవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా షార్‌లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల సిఐఎస్ఎఫ్ దళాల వరుస ఆత్మహత్యలు సంచలనం రేకెత్తించిన నేపథ్యంలో ఈ సారి వారికి మనోబలాన్ని ఇస్తూ అధికారులు ఈ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఈ కార్యక్రమాల సందర్భంగా సిఐఎస్ఎఫ్ దళాలను అభినందించారు. భద్రత బలగాల వల్ల శ్రీహరి కోటలో అంతరిక్ష ప్రయోగ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా చెప్పారు. షార్‌లో భద్రత దళాల గౌరవ వందనాలతో పాటు జాతీయ పతాకానికి సెల్యూట్లు చేస్తూ ప్రదర్శనలు కొనసాగించారు. అనంతరం ఉత్తరాది సంస్కృతి సంప్రదాయాలతో నృత్యాలు చేశారు. సీనియర్ కమాండెంట్ రేఖానంబియార్‌తో పాటు డిప్యూటి కమాండెంట్ నీరేష్‌కుమార్ గౌర్ తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఆదేశం**

చిత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త:
ప్రస్తుత విద్యాసంవత్సరంలో నిర్వహించనున్న ఇంటర్మీడియేట్, టెన్త్ పరీక్షలను పక్కాగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఇంటర్మీడియేట్, టెన్త్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి శనివారం విజయవాడ నుండి కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 నుండి ఇంటర్ పరీక్షలు, ఏప్రిల్ 3 నుండి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నా యన్నారు. పరీక్షలు ప్రారంభం కావడానికి ఒక గంట సమయం ముందే విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు నిరంతర విద్యుత్‌తో పాటు కూర్చొని పరీక్షలు రాయడానికి డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో హాజరు కావడానికి ఆర్టీసీ అధికారులు సరైన బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసమైన మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు కచ్చితంగా అందుబాటులో వుంచాలన్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా వున్న పరీక్షా కేంద్రాల్లో ఎదైనా అత్యవసర వైద్య సేవలు అందించాల్సిన అవసరం వుంటే అంబులెన్స్‌ను అందుబాటులో వుంచాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఇస్తువులకు అనుమతి లేదన్నారు. పరీక్షలను పక్కాగా నిర్వహించ డానికి ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు పూర్తయిన అనంతరం జవాబు పత్రాలను నిర్ధేశించిన ప్రాంతాలకు చేరవేయడానికి పోస్టల్ సిబ్బంది సిద్ధంగా వుండాలన్నారు. పరీక్షల విషయంగా ఎదైనా ఫిర్యాదులు వుంటే కంట్రోల్ రూమ్ నెం.1800 4257 635కు ఫిర్యాదు చేయాలన్నారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ హరినారాయణన్ వివరిస్తూ 31,576 విద్యార్థులు ఇంటర్మీడియేట్ పరీక్షలకు హాజరు అవుతున్నారని వీరి కోసం 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకొంటున్నామని వివరించారు. ఇంటర్ పరీక్షలు ఈ నెల 15 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు టెన్త్ పరీఓలు ఏప్రిల్ 3 నుండి 18వ తేదీ వరకు జరుగనున్నాయని ఈ పరీక్షలను పక్కాగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేస్తున్నామన్నారు.

# ఓటర్లకు ఎర.. ఓటుకు రూ.5 వేలు

**- పరుగులు పెడుతున్న నాయకులు- అయోమయంలో ఓటర్లు**




గూడూరు, మార్చి 11 ప్రభాతవార్త
ఈ నెల 13న జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎంఎల్‌సి ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి. అధికార వైసీపీ, తెలుగు దేశం పార్టీల నాయకులు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నువ్వానేనా అనే రీతిలో ప్రచారం ముమ్మరంగా సాగించారు. ఆయా పార్టీలు విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకొని ప్రచారం చేశాయి. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని వైసీపీ బలపరిచిన అభ్యర్థి, టీడీపీ బలపరిచిన అభ్యర్థి ఓటర్లను ప్రసన్నం చేసునేందుకు ఓటుకు రూ.5 వేలు చొప్పున పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. కొన్నిచోట్ల బడా చోటా నాయకులు ఉపాధ్యాయులు, పట్టభద్రులను తోటలు, హోటళ్లలో సమావేశాలు నిర్వహించి నగదు పంపిణీకి సిద్ధం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇరు పార్టీలు బలపరిచిన అధికార, ప్రతిపక్ష అభ్యర్థులను గెలిపిస్తే ఉపాధ్యాయులను కోరుకున్న చోటికి బదిలీ చేస్తామని ఇరు పార్టీలు హామీ ఇస్తున్నాయి. రహస్య ప్రదేశాలకు పిలిపించుకొని తమ సమస్యలు చెబితే మా అధినేతల ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని ఈ ఒక్కసారి తమకు అవకాశం ఇవ్వాలని చేతులు జోడించి నమస్కరిస్తున్నారు. ఏదిఏమైనా ఓటర్లు విద్యావంతులైనందున ఎటు వైపు మొగ్గుతారో ఈ నెల 16న ఓట్ల లెక్కింపులో వారి భవితవ్యం తేలనుంది.

## ఉష్ణోగ్రతలు
11/3/2023



- తిరుపతి 34 డిగ్రీలు
- చిత్తూరు 35 డిగ్రీలు
- కుప్పం 32 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 34 డిగ్రీలు
- వెంకటగిరి 35 డిగ్రీలు
- గూడూరు 35 డిగ్రీలు

## బంగారం ధరలు
11/3/2023



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5,270
24క్యారెట్స్ 1గ్రాము రూ.5,749

## కోడిగ్రుడ్ల ధరలు
11/3/2023



కోడిగ్రుడ్డు :రూ.5.50
1 డజను: రూ.66.00



ఆరోగ్యం మెరుగుపడి చలాకీగా ఆడుకుంటున్న పులి కూనలు..

## మెరుగుపడుతున్న పులి కూనల ఆరోగ్యం

తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 11 ప్రభాతవార్త:
నంద్యాల జిల్లా ఆత్మకూరు రిజర్వ్ ఫారెస్ట్‌లో తల్లి పులి నుండి దూరమై తిరుపతి ఎస్వీ జూ పార్కుకు చేరిన నాలుగు పులి కూనల ఆరోగ్య పరిస్థితి క్రమేపీ మెరుగుపడుతోందని జూ పార్కు వెటరినరీ డా॥సత్యప్రకాష్ అరుణ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.10వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు జూకు చేరిన సమయంలో అవి డీహైడ్రేషన్‌కు లోనై ఉన్నాయి.ఆరోగ్యపరంగా మూడు పులి కూనలు యాక్టివ్‌గా ఉన్నా,అందులో ఒకటి మాత్రం మొదటి రోజు సాయంత్రం వరకు కొంత నీరసంగా ఉందన్నారు.తిరుపతి వెటరినరీ యూనివర్శిటీకి చెందిన ఐదుగురు డాక్టర్ల బృందం వచ్చి జూకు చెందిన డాక్టర్లు,అధికారుల సమక్షంలో వాటికి అన్ని రకాలుగా వైద్య పరీక్షలు నిర్వహించి వారి అబ్జర్వేషన్‌లో ఉంచడం జరిగిందన్నారు. తమకు అలాగే జూ అధికారులకు కూడా అవి త్వరగా కోలుకుంటాయన్న నమ్మకం వచ్చిందని డా॥సత్యప్రకాష్ అరుణ్ అన్నారు.

# ఆరోపణలున్న అధికారులను ఎన్నికల విధుల నుండి తొలగింపు



**కలెక్టర్ వెంకట రమణారెడ్డి**

తిరుపతిరూరల్, మార్చి11 ప్రభాతవార్త:
ఎన్నికల విధులలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను ఎన్నికల విధుల నుండి తొలగిస్తున్నట్లు కలెక్టర్ వెంకట రమణారెడ్డి తెలిపారు. ఎన్నికల విధులలో అలసత్వం వహించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలలో భాగంగా ఎన్నికల విధుల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. శనివారం కలెక్టర్ ఎస్పీ పరమేశ్వరరెడ్డితో కలిసి డిఆర్వో శ్రీనివాసరావు, ఆర్డీఓ, పోలీసు అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కంప్యూటర్ ఎంట్రీ సమయంలో జరిగిన పొరపాట్లు కారణమని, ధరఖాస్తులలో వున్న అడ్రస్‌లను పరిశీలిస్తే ఆ ఓటర్లు ఉన్నారని తెలిసిందని, ఓటర్ల జాబితాలో డేటా ఎంట్రీలో తప్పుల రావటానికి కారణమైన, ఎన్నికల విధుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏఈఆర్ఓ వెంకటరమణ, డిప్యూటీ కమీషనర్ చంద్రమౌళిరెడ్డి, ఆరుమంది బిఎల్‌ఓలను ఎన్నికల విధులను తప్పించినట్లు తెలిపారు. గెజిటెడ్ అధికారుల అటెస్టేషన్ సర్టిఫికేట్స్ ఉన్నవాటిని ఓటరు జాబితాలో ఉంచడం జరిగిందని, సదరు ఓటరు తప్ప వేరేవాళ్ళు దొంగ ఓటు వేయటానికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎస్పీ పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు సిబ్బంది, మహిళా పోలీసు తనిఖీలు చేపట్టి ఓటరు స్లిప్, గుర్తింపు నిర్ధారణ పత్రం మినహా సెల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ సమాగ్రి పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడవన్నారు. తగినంత పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేసి, పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా బ్యారికేడింగ్ ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్డీఓ కనక నరసారెడ్డి, అదనపు ఎస్పీ వెంకట్రావు, కులశేఖర్, విమలాకుమారి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

**దొంగ ఓటర్లపై కేసులు బనాయించాలి .. అఖిలపక్ష పార్టీ నేతల డిమాండ్**




గాంధీ విగ్రహం ముందు మాట్లాడుతున్న అఖిలపక్ష పార్టీ నేతలు

తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 11 ప్రభాతవార్త:
ఈనెల 13వ తేదీ జరగనున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని, అలాగే దొంగ ఓటర్లపై కేసులు బనాయించాలని అఖిలపక్ష పార్టీనేతలు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం స్థానిక ఆర్టీసీ సెంట్రల్ బస్‌స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం నుండి ఈస్ట్ పోలీస్ స్టేషన్ ముందున్న గాంధీ విగ్రహం వరకు సిపిఎం,సిపిఐ,తెలుగుదేశం,కాంగ్రెస్,ఆమ్ ఆద్మీ పార్టీ నేతల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాధాకృష్ణ,తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు నరసింహయాదవ్,కాంగ్రెస్ నేత యార్లపల్లి గోపి,ఆమ్ ఆద్మీ పార్టీ నేత నగేష్‌లు మాట్లాడుతూ..తిరుపతిలో అర్హత లేని గ్రాడ్యుయేట్ ఓటర్లు 7 వేల ఓట్లు ఉన్నాయని,వాటిని అరికట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు.అర్హత లేని వారికి ఓటు హక్కు కల్పించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కందారపు మురళి, టి.సుబ్రహ్మణ్యం, జయచంద్ర,సాయిలక్ష్మి, మాధవ్,హేమలత,సిపిఐ నాయకులు విశ్వనాథ్, ఎన్‌డి.రవి,రామకృష్ణ,మంజుల,రత్నమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ ధాతృత్వం



కుప్పం, మార్చి 11 ప్రభాతవార్త

కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ తనలోని మానవ త్వాన్ని మరోమారు చాటుకున్నారు. కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు వివిధ అవసరాల నిమిత్తం ప్రత్యేక ప్రతిభావంతులు వస్తుంటారు. అయితే వీరిని తీసుకెళ్లేందుకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ తనవంతు సాయంగా ప్రత్యేక ప్రతిభావంతుల సౌకర్యార్థం వీల్ ఛెయిర్‌ను అందజేశారు. శనివారం ఈ వీల్ చెయిర్‌ను సబ్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్యకు అప్పగించారు. వీల్ చెయిర్‌ను అందించిన ఛైర్మన్‌కు సబ్ రిజిస్ట్రార్ కృతజ్ఞతలు తెలిపారు.

## శివశంకర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం



కుప్పంరూరల్, మార్చి 11 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శివశంకర్‌కు భారత్ వర్చువల్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్‌ను శనివారం కర్ణాటక రాజధాని బెంగళూరులో ప్రదానం చేశారు. శివశంకర్ చేపట్టిన వివిధ సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి డాక్టరేట్‌ను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు డాక్టరేట్ ప్రదానం చేయడం పట్ల భారత్ వర్చువల్ యూనివర్సిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ముందుంది మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడ్తామని ఆయన పేర్కొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లకు 16మంది ఎంపిక



కుప్పంరూరల్, మార్చి 11 ప్రభాతవార్త

కుప్పం లయన్స్ క్లబ్ అధ్వర్యంలో శనివారం పిఇఎస్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. మొత్తం 104మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 16మందిని ఉచిత ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శిబిరంకు హాజరైన వారికి డిఆర్ ఆప్టికల్స్ యాజమాన్యం భోజన వసతి సమకూర్చారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డా॥ అంబా మహేష్, అడ్మినిస్ట్రేటర్ పి.జి. సెల్వం, కోశాధికారి సెంధిల్, సభ్యులు ప్రసాద్, శివ, మతీన్, ధీరజ్, లెనిన్, వైద్యులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రి పంపిణీ

కుప్పం, మార్చి 11 ప్రభాతవార్త

ఈనెల 13న జరగనున్న తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అధికార యంత్రాంగం గట్టి చర్యలు చేపట్టింది. కుప్పం నియోజకవర్గానికి సంబంధించి కుప్పం రెవెన్యూ కార్యాలయంపైభాగంలో తాత్కాలిక ఎన్నికల స్ట్రాంగ్‌రూంను ఏర్పాటుచేశారు. ఇక్కడ సాయుధ పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇక సోమవారం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, శాంతిపురం, రామకుప్పం, గుడుపల్లె మండల కేంద్రాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఆదివారం నాడు ఎన్నికల సామగ్రిని ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. కాగా కుప్పం డివిజన్ పరిధిలో పట్టభద్రుల ఓటర్లు 7054మంది ఉండగా 9 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఓటర్లు 457మంది ఉండగా నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు.

## కారుతో సహా కర్ణాటక మద్యం స్వాధీనం



శాంతిపురం, మార్చి 11 ప్రభాతవార్త

కుప్పం - కెజిఎఫ్ మార్గంలో గెసికపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కారుతో సహా కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు రాళ్లబూదుగూరు ఎస్సై మునస్వామి తెలిపారు. కుప్పం మండలం బంగానత్తంచెందిన గణేష్ అనే వ్యక్తి టాటా ఇండికా కారులో తరలిస్తున్న 31625రూ.ల విలువ చేసే కర్ణాటక మద్యం పట్టుబడిందన్నారు. అలాగే శివరాంపురంకు చెందిన రాజశేఖర్ 7800రూ.ల విలువ చేసే కర్ణాటక మద్యంను టు వీలర్‌లో తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## సీజ్ చేసిన వాహనాలవేలంతో రూ 1.13లక్షల ఆదాయం

శాంతిపురం, మార్చి 11 ప్రభాతవార్త



వివిధ ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన ఏడు టువీలర్లు, ఓ కారును శనివారం రాళ్లబూదుగూరు పోలీస్ స్టేషన్‌లో చిత్తూరు సెబ్ అసిస్టెంట్ సూపరింటిండెంట్ ఆయేషాబేగం అధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వాహనాల వేలం ద్వారా రూ 1,13,870ల ఆదాయం లభించింది. కార్యక్రమంలో సెబ్ సిఐ కిషోర్ కుమార్, ఎస్సై మునస్వామి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అండ ఎప్పుడూ ఉంటుంది - ఎంఎస్ఆర్

రేణిగుంట, మార్చి 11 ప్రభాతవార్త:



పార్టీలకతీతంగా పేద ప్రజలకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అండ ఎప్పుడూ ఉంటుందని తారక రామానగర్ వైసీపీ ఇన్‌చార్జి మన్యం శ్రీనివాసులురెడ్డి (ఎంఎస్ఆర్) నొక్కి వక్కాణించారు. ఇటీవల కాలంలో తారక రామానగర్‌కు చెందిన భాగ్య లక్ష్మి జ్వరంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను ఎంఎస్ఆర్ శనివారం పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రజా నేతగా అభివర్ణించారు. పేదలకుసేవ చేయడం కోసం రాత్రి, పగలు కష్టపడుతున్నారన్నారు. తండ్రి బాటలోనే కుమార్తె పవిత్రరెడ్డి ప్రజాసేవ చేస్తున్నారన్నారు. ప్రజలకే కష్టం వచ్చినా తారక రామానగర్ పార్టీ కార్యాలయంలో తెలియచేసినా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి తెలియజేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తారక రామానగర్‌లో కుక్క కాటుకు గురైన బాలునికి వైద్య సేవలకు గాను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పది వేలు ఆర్థిక సాయం చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. పరామర్శించిన వారిలో రాజేష్, రమేష్, కృష్ణమూర్తి, నవీన్, ధర్మ, కిరణ్, శీను, రవీంద్ర, కన్నయ్య, కవిత, తహసీన, షాహిదా, స్వర్ణలత, తులసి, భవాని, శక్తి అమ్ములు, చైత్ర తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్



బంగారుపాళ్యం, మార్చి 11 ప్రభాతవార్త:

ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించడానికి పక్కా ఏర్పాట్లు చేపట్టామని బంగారుపాళ్యం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నరసింహారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనుందని, ఇందుకోసం బంగారు పాళ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రంను ఏర్పాటు చేశామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో 2,210 మంది ఓటర్లు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో 145 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో వుంటుందని, పోలింగ్ కేంద్రాల్లోకి ఎలాంటి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రిక్ వస్తువులు పూర్తిగా నిషేధించినట్లుపేర్కొన్నారు.ప్రశాంతపోలింగ్‌కు మండల ప్రజలు సహకారం అందించాలని ఆయన కోరారు.

## పిల్లల పట్ల శ్రద్ధ వహించాలి

బంగారుపాళ్యం, మార్చి 11 ప్రభాతవార్త:

ఈ ఏడాది టెన్త్ పరీక్షలకు హాజరు అవుతున్న విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపించాలని టేకుమంద జడ్పీ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ అబ్దుల్ సుభాన్ కోరారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలలో శనివారం టెన్త్ విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెడ్మాస్టర్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలన్నారు. అలాగే ఇంటి వద్ద పిల్లలను తగు రీతిలో చదివించి పరీక్షా కేంద్రాలకు పంపాలన్నారు. ఉపాధ్యాయులు రవిచంద్రారెడ్డి, షంషీర్‌ఖాన్, జయప్రకాష్, వేణురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ వైస్ ఛైర్మన్ చొరవతో మూడు బస్సు సర్వీసులు

పాలసముద్రం, మార్చి 11 ప్రభాతవార్త:

ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి చొరవతో పాలసముద్రం మండలం వనదుర్గాపురం నుండి బెంగళూరు, చిత్తూరులకు మూడు బస్సు సర్వీసులు ప్రస్తుతం నడుస్తున్నాయి. వనదుర్గాపురం నుండి బెంగళూరుకు ఆర్టీసీ బస్సు సర్వీసు సౌకర్యం కల్పించాలని ఆరు నెలల ముందు డిప్యూటీ సిఎం నారాయణస్వామిని ప్రజలు విన్నవించుకొంటే ఆయన ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డికి చెప్పి బెంగళూరు బస్సు సర్వీసుతో పాటు చిత్తూరుకు ఒక బస్సు సర్వీసును ప్రారంభించారన్నారు. అయితే రాత్రి సమయంలో ఇక్కడి నుండి బెంగళూరుకు వెళ్ళడానికి కొత్తగా ఒక సర్వీసును ప్రారంభించాలని కోరితే ఆయన అంగీకరించి మరొక సర్వీసును ప్రారంభించారన్నారు. పాలసముద్రం ప్రజలకు రవాణా కష్టాలను ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి తీర్చారని ప్రజలు పేర్కొన్నారు.

## ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాలు

గుడిపాల, మార్చి 11 ప్రభాతవార్త:



మండల పరిధిలో ఎక్స్‌ప్రెస్ హైవే పనులు నిర్వహిస్తున్న మాంటోకార్లో లిమిటెడ్ ఎక్స్‌ప్రెస్ హైవే ఫేజ్ త్రీ ప్యాకేజ్ వన్‌లో శనివారం జాతీయ భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌ప్రెస్ హైవే చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ సంశల్‌హక్, ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్‌చంద్రలు మాట్లాడుతూ కార్మికుల భద్రత కోసం తమ కంపెనీ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. భద్రతా ప్రమాణాలకు తమ కంపెనీ ఎప్పుడు ప్రాధాన్యత ఇచ్చి అమలు చేస్తోందన్నారు. కార్మికుల భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలను ఈ సందర్భంగా వారు కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ఇన్‌ఛార్జీ వీర హనుమాన్, క్వాలిటీ మేనేజర్‌శ్రీనివాసులు,వర్క్‌మేనేజర్‌పావగాడిమయూర్,హెచ్‌ఆర్ వేదప్రకాష్, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## అదృశ్యం అయిన వ్యక్తి తమిళనాడులో ఆత్మహత్య

పాలసముద్రం, మార్చి 11 ప్రభాతవార్త:

పాలసముద్రం మండలంలో గత మూడు నెలల క్రితం అదృశ్యం అయిన వ్యక్తి తమిళనాడు రాష్ట్రంలోని ఓ ప్రాంతంలో ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. కావేరిరాజపురం పంచాయతీ సిఎం కండ్రిగ గ్రామంకు చెందిన మనోహర్(39) కుటుంబంతో భార్యతో విబేధించి మూడు నెలల క్రితం ఇల్లు విడిచి వెళ్ళిపోయాడు. తన భర్త ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య, బంధువులతో కలిసి పాలసముద్రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి తమిళనాడు రాష్ట్రం తిరువళ్ళూరు జిల్లా పళ్ళిపట్టు తాలుకా వడకుప్పం సమీపంలో ఓ చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు. ఈ పరిస్థితుల్లో రెండు రోజుల క్రితం అటువైపు వెళ్తున్న గ్రామస్తులు చెట్టుకు ఎవరో ఉరి వేసుకొని మృతి చెంది వుండటం చూసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలం చేరుకొని ఆత్మహత్య చేసుకొన్న వ్యక్తి ఎవరనే విషయంపై ఆరా తీశారు. స్థానికులు కాకపోవడంతో వివరాలను ప్రక్క పోలీస్ స్టేషన్లకు పంపి విచారణ చేపట్టడం ప్రారంభించారు.పాలసముద్రం పోలీసులు తమ స్టేషన్ పరిధిలో ఒక మిస్సింగ్ కేసు నమోదైందని చెప్పి మనోహర్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు సంఘటనా స్థలంకు వెళ్ళి మృతదేహం మనోహర్‌దిగాగుర్తించారు.మృతదేహంకుళ్ళిపోయి వుండటంతో తమిళనాడు డాక్టర్లతో అక్కడే పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు మృతదేహం అప్పగించడం జరుగుతుందని ఎస్ఐ సురేష్ పేర్కొన్నారు.

## శ్రీ సుగుటూరు గంగమ్మ జాతరకు ప్రత్యేక బందోబస్తు,ఏర్పాట్లు.

- సిఐ మధుసూదన్ రెడ్డి.



పుంగనూరు మార్చి 11 ప్రభాతవార్త :

ఈ నెల14,15తేదీలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే శ్రీ సుగుటూరు గంగమ్మ జాతరకు ప్రత్యేక బందో బస్తు, ఏర్పాట్లు పూర్తి చేసామని పుంగనూరు సిఐ మధుసూదన్ రెడ్డి తెలిపారు.శనివారం సాయంత్రం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎస్పి రిశాంత్ రెడ్డి ఆదేశాలమేరకు మూడురోజుల పాటు పట్టణంలో పెద్దఎత్తున పోలీసు బలగాలు మోహరింపజేస్తామన్నారు.ముగ్గురు డిఎస్పిలు,8మంది సిఐలు,ఎస్సైలు 22మంది,350మంది పోలీసులు బందోబస్తుకోసం వస్తున్నారన్నారు.అంతేకాకుండా అవసరమైతే ప్రత్యేక బలగాలను కూడా రప్పిస్తామన్నారు.పట్టణంలో బస్సులు,లారీలు,కార్లు అనుమతించబోయిది లేదని వీటిని బైపాస్ రోడ్డుద్వారా మళ్ళిస్తామని తెలిపారు.బ్రాహ్మణవీధి,నగిరివీధి, కట్టకిందపాళ్యం,తూర్పు మొగసాల, తేరు వీధులలో ద్విచక్రవాహనాలను కూడా అనుమతించేది లేదన్నారు.కమీషనర్ నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ సానిటరీ,వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో పారిశుద్యచర్యలు,వైద్యసేవలు అందజేస్తామన్నారు. వివిధ మతాలలకు చెందిన మత పెద్దలను పిలిపించి జాతరకు సహకరించాలని ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడినా సహించబోమన్నారు.ఎస్సైలు మోహన్‌కుమార్,కుల్లాయ ప్పలు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో కర్నాటక లోకాయుక్త జడ్జి

కాణిపాకం, మార్చి 11 ప్రభాతవార్త:

కర్నాటక రాష్ట్ర లోకాయుక్త జడ్జి జస్టిస్ బిఎస్.పాటిల్ శనివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నేటి యువతరం ప్రతిభతోనే దేశాభివృద్ధి



చిత్తూరురూరల్, మార్చి 11 ప్రభాతవార్త:

నేటి యువతరం ప్రతిభతోనే దేశాభివృద్ధి ఆధారపడ వుందనీ విజయం విద్యాసంస్థల అధినేత డా. తేజో మూర్తి తెలిపారు. శనివారం స్థానిక విజయం బిజినెస్ స్కూల్‌లో ఫ్రెషర్స్, ఓరియంటేషన్ డేను ఘనంగా ఏర్పాటు చేసారు. అకడమిక్ డైరెక్టర్ శైలజామూర్తి మాట్లాడుతూ విద్యార్థులు సమయ నిర్వహణ పాటించి అభివృద్ధి చెందాలనీ, అప్పుడే కుటుంబంతో పాటు దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.వి. మురళీక్రిష్ణ,అధ్యాపకులు శేషగిరిరావు, కవిత, జయంత్‌లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

చిత్తూరురూరల్, మార్చి11 ప్రభాతవార్త:



చిత్తూరు పట్టణం గాంధీరోడ్డులోని లిటిల్‌రోస్ ఇంగ్లీషు మీడియంపాఠశాలలోపదవతరగతిచదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కాణిపాకం సమీపంలోని సిద్దం పల్లెలో వెలసిన శ్రీ విఘ్నేశ్వర మహాపిరమిడ్ శక్తి క్షేత్రంనందు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి.గోపాలక్రిష్ణమూర్తి తెలిపారు. ఈ వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న రిటైర్డు కామన్ ఎక్జామినేషన్ బోర్డు సెక్రెటరీ వీరరాఘవులునాయుడు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు పదవతరగతిలో వచ్చే మార్కుల ప్రాతిపదికన ఆధారపడి వుంటుందనీ, మీ ఆశయం నెరవేరడానికి విద్యార్థిని, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవితే సంకల్పం సిద్దిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాధరెడ్డి, ఆడిటర్ రాజశేఖర్, పాఠశాల డైరెక్టర్స్ డాక్టర్ లోహిత్‌కుమార్, రాధిక గోపాలక్రిష్ణ, పవిత్రలోహిత్, అకడమిక్ ఇన్‌ఛార్జీ దుర్గశ్రీ, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒ కార్యాలయ కాంటాక్ట్ ఉద్యోగి గుండె పోటుతో మృతి

గంగాధర నెల్లూరు, 11 మార్చి ప్రభాతవార్త:



మండల ఎంపిడిఒ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న కాంటాక్ట్ ఉద్యోగి ఎం.యుగంధర్ (45) గుండెపోటుతో మరణించాడు. వివరాల్లోకి వెళ్లితే తుగుండ్రం పంచాయతి కండ్రిగ గ్రామ దళితవాడకు చెందిన యుగంధర్ శరివారం కావడంతో సొంత పనిమీద మోటార్‌సైకిల్ పై వెళ్లడానికి కూర్చున్నాడు. అప్పుడే ఛాతి నొప్పితో నేలకొరిగి పోయాడు. వెంటనే చికిత్స నిమిత్తం అసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. వీరికి వివాహమై 15 సంవత్సరాలు గడుస్తున్న సంతానం లేక రెండు నెలల క్రితమే ఓ మగ బిడ్డ జన్మించాడు. లేకలేక జన్మించిన బాబు రెండు నెలలకే తండ్రిని కోల్పోయి అనాధగా మారిన సంఘటన చుట్టుపక్కల గ్రామస్తులను తోటి ఉద్యోగస్తులను కలచివేసింది. బిడ్డకు జన్మనిచ్చిన బాలింత తల్లి కుటుంబాన్ని పోషించే భర్త మరణాన్ని జీర్ణించుకోలేక సొమ్మసిల్లిపోయింది. ఎంపిడిఒ శ్రీదేవి సంఘటన స్థలానికి చేరుకొని ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు

## వైకాపా సీనియర్ నేతలు మృతి

-రాష్ట్ర నేత విజయభాస్కర్ రెడ్డి సంతాపం



పెద్దపంజాణి మార్చి 11 ప్రభాతవార్త :

మండలంలోని తుర్లపల్లికు చెందిన వైకాపా సీనియర్‌నేతగోపి తండ్రి రామచంద్రయ్య మృతిచెం దారు. అదే క్రమంలో మండలంలోని శివాడిగ్రామంకు చెందిన ఎ.శ్రీనివాసులురెడ్డి మాతృమూర్తి చెంచు లక్ష్మమ్మ మృతిచెందారు.వీరుగతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు.ఈ నేప థ్యంలో శనివారం మాజీఎంపిపి వైకాపా రాష్ట్రకార్యదర్శి రెడ్డివారి విజయభాస్కర్ రెడ్డి,ఎంపిపి ఎన్.రెడ్డె ప్ప వారి నివాసాలవద్దకు చేరుకుని వారి భౌతికాయానికి పూలమాలలువేసి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సంతాపం తెలియజేసారు. కార్యక్రమంలో తుర్లపల్లి అమర్నాథ్,నందకుమార్,ప్రసాద్, మాజీ సర్పంచ్ ధనంజయరెడ్డి,రవిచంద్రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటరమణ,ఫీల్డ్‌అసిస్టెంట్ శైల తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల సమయంలో ప్రత్యేక శ్రద్ధ చూపండి

వెదురుకుప్పం,మార్చి 11 ప్రభాతవార్త :



పదవతరగతివిద్యార్థులకుపరీక్షలుసమీపించిన తరుణంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని దేవళంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందరేశ్ అన్నారు. శనివారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యర్థులకు ఇతర పనులు అప్పజేపకుండా చదువు పై శ్రద్ధ చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు.పాఠ్యాంశాలు బోధించు ఉపాధ్యాయులు అత్యధిక మార్కులు సాధించడంకు తక్కువ సమయంలో ఎలా చదవాలలో చూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందిని ఆ దిశగా విద్యార్థులను చదివించాలని చెప్పారు. విద్యార్థులు ఏమి చేస్తున్నారు... ఎలా చదువుతున్నారు తల్లిదండ్రులు చూడాలని చెప్పారు. సంవత్సరం చదివిన అంశాలు పరీక్షల నేపధ్యంలో చదవడం మరో ఎత్తని గుర్తించాలని తెలిపారు. తల్లిదండ్రుల సందేహాలను నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రులు కమిటీ ఛైర్మెన్ ఉమాపతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిని గెలించాలని విస్తృత ప్రచారం

వెదురుకుప్పం,మార్చి 11 ప్రభాతవార్త :



ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శ్యామ్ ప్రసాద్ రెడ్డిని గెలించాలని మండలంలో విస్తృతంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం శనివారం ప్రచారం నిర్వహించారు. మాంబేడు, పెరుమాళ్ళపల్లె, చవటగుంట, పచ్చికాపల్లం, నల్లవెంగనపల్లె, తిప్పినాయుడు పల్లె, పాతగుంట, జక్కదొన గ్రామాల్లో ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని యువత చదుకున్న వారు గుర్తించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు ప్రథమ ప్రాధన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి చలం పాళ్యం సుకుమార్, మండల వైసీపీ అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి, పెరుమాళ్ళపల్లె ఎంపిటిసి తోకల మురళి రెడ్డి, గాండ్ల రాష్ట్ర డైరెక్టర్ పురుషోత్తం, సర్పంచులు శశిఆనంద రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గోవిందన్, రాజేశ్వరి. శిల్పా, పుష్ప. ఎంపిటిసి భాస్కర్, నాయకులు బండి గోవర్ధన్ రెడ్డి, హేమసుందర్ రెడ్డి, బట్టే సుబ్రమణ్యం, కేశవులు రెడ్డి, భీమశంకర్ రెడ్డి, బొజ్జా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## 2024 ఎన్నికల్లో టిడిపి టికెట్ నాకే



మాజి ఎంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి మార్చి 11 ప్రభాతవార్త

2024 ఎన్నికల్లో వెంకటగిరి నియోజవర్గ తెలుగు దేశం పార్టి టికెట్ తనకేనని మాజి ఎంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు.శనివారం నాడు ఆయన విలేకరు సమాశంలో మాట్లాడుతూ తిరుపతిలో ఏడు వేల ఓట్లు దొంగవి చేర్చినట్లు స్పష్టం చేశారు. శుక్రవారం నాడు ఆయన నివాస గృహంలో విలేకుల సమావేశంలో మాట్లాడుతూ 2009 ఎన్నికల్లో కూడ వంద మందిప్రయత్నం చేశారని తనకే టికెట్ వచ్చినట్లు తెలిపారు.తాను గెలిచినా,ఓడినా నియోజక వర్గంను నమ్ముకొని ఉన్నానని తెలిపారు.ప్రజలకు అన్నా క్యాంటిన్‌ను ఏర్పాటు చేసి పేదలకు అన్నం పెడుతున్నట్లు తెలిపారు.ఎంతమంది టికెట్ కోసంప్రయత్నం చేసిన తనకే మాసి సిఎం చంద్రబాబునాయుడు టికెట్ ఇస్తారని తెలిపారు.టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి రోహిత్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సిఎం జగన్ తుంగలో తొక్కినట్లు తెలిపారు. నిరుద్యాగులకు ఉద్యాగాలు,రాష్ట్రానికి ప్రత్యేక హోద,తదితర హామీలను ఇచ్చి గాలికివదిలినట్లు తెలిపారు.అన్ని వర్గాల వారిని జగన్ మోసం చేసినట్లు తెలిపారు.రాష్ట్ర కార్యదర్శి జి నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును సిఎంనిలిపి వేసినట్లు తెలిపారు.అమరావతి రాజదానిని ఎత్తివేస్తున్నట్లు తెలిపారు .సమావేశంలో మాజి ఎఎంసి చైర్మన్ పి రాజేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవికె ప్రసాద్‌నాయుడు,నాయకు లు సత్యానాయారణ, గంగాదర్, ఆనంద్,చంద్రరెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

**గూడూరు, మార్చి 11 ప్రభాతవార్త** గూడూరులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను, రిసెప్షన్ సెంటర్‌లను తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ పరిశీలించారు. ఈ నెల 13న ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు అవసరమైన సామగ్రి పంపిణీ చేసేందుకు శనివారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియ చేయాలని, ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సులు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లో పోలింగ్ కేంద్రం ఆవరణలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది, ఏజెంట్ల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఉండాలన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్, తహశీల్దార్, ఎలక్షన్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

- తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

గూడూరు, మార్చి 11 ప్రభాతవార్త

ఎంఎల్‌సి ఎన్నికల్లో అధికారులు పొరపాట్లకు తావులేకుండా సజావుగా నిర్వహించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం ఆయన గూడూరులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఎల్‌సి ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎంఎల్‌సి ఎన్నికల్లో అధికారులు జాగ్రత్తగా ఉండాలన్నారు. గూడూరు నియోజకవర్గంలో శనివారం ఎంఎల్‌సి ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర ముఖ్యమని అన్నారు. అధికారులు ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. ఈ నెల 12న ఎన్నికల సామగ్రితో రూట్‌వారీగా వెళ్లాలని వివరించారు. ఈ నెల 13న ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ విధించిన నిబంధనల ప్రకారం, పోలింగ్ అధికా



రులు పొందిన శిక్షణ ప్రకారం ఎన్నికలను పకడ్బందీగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల్లోకి పోలింగ్ అధికారులు, ఓటర్లు సెల్‌ఫోన్లు తీసుకురాకూడదని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు అందుబాటులో ఉంటారని, ఓటర్లను గుర్తించిన తర్వాతే ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు అనుమతి ఇవ్వాలని పోలింగ్ అధికారులకు సూచిం చారు. కొవిడ్ నిబంధనల ప్రకారమే పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఓటరు మాస్కు ధరించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద హెల్త్ డెస్క్, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ అధికారులు బస్సులో నేరుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లాలని, మధ్యలో ఎక్కడా ఆగవద్దని సూచించారు. బ్యాలెట్ బాక్సులను కంపార్ట్‌మెంట్‌లో పెట్టవద్దని, పోలింగ్ అధికారులకు ఎదురుగా పెట్టాలని సూచించారు. పోలింగ్ ముగిశాక బ్యాలెట్ బాక్సులను ఏజంట్ల సమక్షంలో సీల్ చేసి బస్సులో బందోబస్తుతో నేరుగా సంబంధిత రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొచ్చి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్, గూడూరు తహశీల్దార్, ఎంపిడిఓ, గూడూరు టౌన్ సిఐ హజరత్‌బాబు, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీవీధిలో పాము కలకలం

సూళ్లూరుపేట, మార్చి 11 ప్రభాతవార్త

సూళ్లూరుపేట పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే గడియార స్తంభం సెంటర్‌లో ఓ పాము కలకలం రేపిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి తన మోటార్ బైక్‌ను పట్టణంలోకి తీసుకొచ్చి గడియారం సెంటర్ సమీపంలో పార్కింగ్‌లో ఉంచాడు. తర్వాత అతను అనుమానంతో మోటార్‌బైక్‌ను పరిశీలించగా, అందులో పాము ఉన్నట్లు గుర్తించాడు. వెంటనే మెకానిక్‌ను తీసుకొచ్చి పాములు వెలుపలికి తీసేందుకు ప్రయత్నించాడు. కానీ పాము మాత్రం బైక్ నుంచి బయటకు వచ్చి పక్కనే ఉన్న మరో బైక్‌లోకి దూరింది. దీంతో చుట్టుపక్కల వారు పామును చూసి హడలిపోయి పరుగులు తీశారు. పాము మాత్రం నింపాదిగా పక్కనే ఉన్న జ్యూస్ షాపులోకి చొరబడింది. కొంతమంది పామును వెంబడించి దాన్ని కర్రలతో కొట్టి చంపేశారు. ప్రమాదకరమైన తాటిములుగు పాము కావడంతో అక్కడ ఉన్న జనం కొంతసేపు భయపడ్డారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన మోటార్‌బైక్‌లో ఈ పాము రావడం చర్చనీయాంశంగా మారింది. మొత్తంమీద బాపూజీవీధిలో పాము కలకలం సృష్టించింది.

## రసాయన వ్యర్థాలతో మూగ జీవాలు మృత్యువాత

చిల్లకూరు మార్చి 11 ప్రభాతవార్త



మండలంలోని కడివేడు గ్రామ రెవిన్యూలో సర్వేనెంబర్ 885లో వున్న పొలాలు చెరువులో కొందరు చిల్లకూరు, నాయుడుపేట,సూళ్లూరుపేట పట్టణాలలో ఉన్న రసాయన పరి శ్రమలనుండివెలువడినవిషపూరితమైన వ్యర్థాలను కొందరు ఏజెంట్లు తీసుకొని వచ్చి చెరువు, గుంటలలో డ్రమ్ములద్వారా తీసుకొని వచ్చి పరబోస్తున్నారు. గుంటలలో ఉన్న నీటిలో ఈ కలుషితమైన రసాయనాలు నీటితో కలువడంతో అవి త్రాగిన మూగజీవాలు మృత్యు వాత పడుతున్నాయి. పొలంలోకి వెళ్లాలన్నా రైతులు ఆదుర్గన్ని పీలుస్తు నానా ఇబ్బందులు పడుతు రోగాల బారిన పడుతున్నారు. దీంతోపాటు చెరువులో చేపలు,గుంటలలో చేపలు మృత్యువాత పడుతున్నాయనిస్దానికులువాపోతున్నారు.ఇంతజరుగుతున్నాఅధికారులుచూసిచూడనల్లు వ్యవహారించడం స్దానికులుఆగ్రహంవ్యక్తంచేస్తున్నారు.ఇకనైనా అక్రమాలకు అడ్డుకట్టవేయాలని స్దానికులు కోరుతున్నారు.ఈ వాతావరణానికి ప్రజలు కూడా రోగాల బారిన పడే పరిస్థితి నెలకొని వుంది.

## ఉగాది క్యాలండర్ల ఆవిష్కరణ:

శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని జూనియర్ బాలురు కళాశాల ఆవరణలో నాన్‌టీచింగ్ అసోసియేషన్ సారధ్యం లో తెలుగుసంవత్సరాది క్యాలండర్లను శనివారం ఆవిష్కరించారు. నాన్‌టీచింగ్ అసోసియేషన్ తిరుపతి ఆర్ఐఓ రమేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సంఘం జిల్లా అధ్యక్షుడు కందాడి విశ్వేశ్వరరెడ్డి ఉపాధ్యక్షుడు మునిచంద్ర, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, మాజీ అధ్యక్షుడు మాధవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్‌మాట్లాడుతూ మన సంప్రదాయాలు సంస్కృతిని విస్మరించరాదన్నారు. అందుకే తాము ఉగాది క్యాలండర్‌ను రూపొందించామన్నారు.

## మసీదు కమిటి నియామకం

వరదయ్యపాళెం, మార్చి 11 ప్రభాతవార్త



వరదయ్యపాళెంకు సమీపంలోని గోవర్ధన్‌పురంలోని మదీనా మసీదుకు కొత్త కమిటిని ఏర్పాటు చేసుకున్నారు. సుమారు పది సంవత్సరాలుగా మండల కేంద్రంలోని మర్కస్‌కు అనుబంధంగా నిర్వహి స్తున్న గోవర్ధన్‌పురం మదీనా మస్‌జిద్ నిర్వాహకులు స్వతహాగా కమిటిని నియమించుకు న్నారు. గోవర్ధన్‌పురంలోని ముస్లింలు తమ ప్రాంతంలో సొంతంగా మసీదు నిర్మించుకొనుటకు నిర్ణయించుకొని మర్కస్ నిర్వాహకులకు తమ ఆలోచనలను వివరించారు. వారు అంగీకరించటంతో కొత్త కమిటిని నియమించుకున్నారు. నూతన కమిటి అధ్యక్షుడుగా షేక్ అబ్దుల్ నయిముల్లా(ఎస్‌ఏ నయిం)ను ఎన్నుకున్నారు

## ఆర్థిక సహాయం అందించిన బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి రూరల్, మార్చి 11 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మగుడికి చెందిన దిలీప్, పర్విన్‌ల కుమారుడు రెహ్మాన్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ఆర్థికంగా చితికి పోయిన వారు ఎవరైనా ఆర్థిక సహాయం చేస్తారని ఎదురు చూస్తున్నారు. ఈ హృదయ విదారక సంఘటనను వార్డుకు చెందిన షాకిర్‌అలి దేశం నాయకులకు వివరించారు. ఊరందూరు గ్రామంలోని బృందమ్మకు తమ బాధలను విన్నవించారు. దాంతో ఆమె తన కుమారుడు బొజ్జల సుదీర్‌రెడ్డికి సూచించగా ఆయన దిలిప్, పర్విన్ కుటుంబానికి రూ.30వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమాల్లో బాధితులతో పాటు మాజీ టౌన్‌బ్యాంక్ డైరెక్టర్ ఖాదర్‌బాషా, మాజీ కౌన్సిలర్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్‌మాసంలో ముస్లిం ఉద్యోగులకు ఒక గంట అనుమతి

శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలోని మైనారిటి ముస్లింలకు రంజాన్‌మాసం సాయంత్రం ఒక గంట ముందు విధుల నుంచి వెళ్ళటానికి అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. రాష్ట్రంలోని మైనారిటి ముస్లింలు ప్రభుత్వానికి ఓ వినతి పత్రం అందిస్తూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటించే ఆచారం అమలులో ఉంది. ఈ నేపథ్యంలో సాయంత్రం ఉపవాస దీక్షలు విరమించటానికి ముందు ప్రార్థించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో విధుల నుంచి ఒక గంట ముందుగా వెళ్ళి ఏర్పాట్లు చేసుకోవటానికి అనుమతించాలని అభ్యర్థించారు. వారి అభ్యర్థను పరిశీలించిన ప్రభుత్వం సాయంత్రం ఒక గంట ముందు విధుల నుంచి వెళ్ళటానికి అనుమతిస్తూ ఉత్తర్వులు జారి చేసింది. ఈ వెసులుబాటును ఉపాధ్యాయులు, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎన్నికల ఏర్పాట్లుపై కలెక్టర్ పరిశీలన

శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త



ఈనెల 13వతేదీన జరిగే పట్టభద్రులు, ఎంఎల్‌సి ఎన్నికలకు ఏర్పాట్లపై శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి స్కిట్ కళాశాలలో జరుగుతున్న ఏర్పాట్లను ఆర్డీవో రామారావు, తహశీల్దార్ జరీనాలతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ఏర్పాట్లు ఎంతవరకు వచ్చాయి, పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లపై ఆరాతీశారు. వందశాతం ఓట్లు నమోదయ్యేలా చర్యలుతీసుకోవాలని ఓటర్లకు బిఎల్‌ఓలు ఓటింగ్ స్లిప్పులు అందించారా?లేదా అని తెలుసుకున్నారు. నేడు పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్‌బాక్సులు, అవసరమైన సామగ్రిని అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్ట్రాంగ్‌రూంలో ఉన్న బ్యాలెట్‌బాక్సులను పరిశీలించి అధికారులకు తగిన ఆదేశాలు జారీచేశారు. చెక్‌లిస్ట్ ఆధారంగా 43రకాల వస్తువులను తప్పనిసరిగా డివిజన్ స్థాయిలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పంపిణీ జరిగేలా చూడాలని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలైన లైటింగ్ త్రాగునీరు, మరుగుదొడ్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయనతో పాటు ఆర్డీవో రామారావు, తహశీల్దార్‌జరీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసిటీలో డిఎస్పీ జగదీష్‌నాయక్ సుడిగాలి పర్యటన

వరదయ్యపాళెం, మార్చి 11 ప్రభాతవార్త



రేపు జరిగే ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి సత్య వేడు, వరదయ్యపాళెం, నాగలాపురం మండలా లకు ఇన్చార్జిగా శ్రీసిటీ డిఎస్పీ జగదీష్‌నాయక్‌ను నియమిం చారు. శనివారం మండలంలోని మూడు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, పట్టభద్రులు, తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పూర్తి ఏర్పాట్లుజరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ప్రలోభాలకు అవకాశం లేకుండా నిఘా పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, సోషల్‌మీడియాలో వచ్చే అపోహలను నమ్మాల్సిన అవసరం లేదని స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని తెలిపారు. పరిశీలనలో సిఐ శ్రీనివాసులు, ఎఎస్‌ఐ షణ్ముగం, పోలీసు సిబ్బంది తెలిపారు.

## దేవాలయ ప్రహరీగోడ నిర్మాణానికి భూమిపూజ

తొట్టంబేడు, మార్చి 11 ప్రభాతవార్త



మండలంలోని పిల్లమేడు పంచాయతీ మామిడ ిగుంట గ్రామం లో వీరభద్రస్వామి మామిల్లమ్మ మామిడిచెట్టు దేవత ఆలయ ప్రహరీగోడ నిర్మాణానికి అందరివాడు, మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాధంనాయుడు భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామస్తులు ఆయన్ను ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జగన్నాధంనాయుడు మాట్లాడుతూ తనపై గ్రామస్తులకు ఉన్న అభిమానం వెలకట్టలేనిదన్నారు. కార్యక్రమంలో మామిడిగుంట గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా సురేంద్ర



శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త

రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా శ్రీకాళహస్తికి చెందిన కుంట్రపాకు సురేంద్రబాబు ముదిరాజ్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు ప్రకటించారు. తిరుపతిలో పలువురు బిసి నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం అనంతరం సురేంద్రముదిరాజ్‌ను రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ నియామకపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాజకీయ పార్టీగా ఆవిర్భవించి 175స్థానాల్లోను బిసి ప్రతినిధులు పోటీ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరిక్రాంతి కుమార్, జిల్లా అధ్యక్షుడు నాగరాజుగౌడ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగ కాలువలో శవమై తేలిన శ్రీనివాసులు

కేవీబీ పురం, మార్చి 11 ప్రభాతవార్త:

కాల కృత్యాల తీర్చుకునేందుకు వెళ్లి తెలుగు గంగ కాలువలో ఈ నెల 9వ తేదీ కాలు జారి పడి మృత్యువాత పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. కేవీబీ పురం ఎస్ఐ లోకనాథం మేరకు వివరాలు ఇలా.... శ్రీకాళహస్తి రూరల్ మండలం మంగళపురి గ్రామం తొట్టంబేడు మండలం ఎలగనూరు కాలనీకి చెందిన వెంకటయ్య కుమారుడు ఎం.శ్రీనివాసులు(52) పనులకు వస్తూ కాలంలో మరుగుదొడ్డికి అని వెళ్లి గంగ కాలువలో కాలు జారి పడిన సంఘటన ఈ నెల 9వ తేదీ చోటు చేసుకుంది. కేవీబీ పురం మండలం అంజూరు గ్రామం వద్ద తెలుగు గంగ కాలువలో శవమై తేలుతున్న శవాన్ని స్థానికులు చూసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ సునీల్, సిబ్బందితో కలసి హుటాహుటిన శ్రీనివాసులు శవాన్ని తెలుగు గంగ కాలువలో నుంచి బయటకు తీసి శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. శనివారం మధ్యాహ్నం పోస్టుమార్టం అనంతరం శవాన్ని బంధువులకు అప్పగించారు. వివరాలు గుర్తించి వారి బంధువులకు అప్పగించారు. ఎస్ఐ సునీల్, ఏఎస్ఐ లోకనాథంలు పోలీసులు, గ్రామస్థులు అభినందించారు.

## ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత శాతం సాధించాలి

కేవీబీ పురం, మార్చి 11 ప్రభాతవార్త:

10వ తరగతి విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటకృష్ణయ్య కోరారు. శనివారం కేవీబీ పురం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సమీపిస్తున్నందుకు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థి తమ ఇంటి వద్ద కచ్చితత్వంగా వ్యవహరించి ఉదయం, సాయంత్రం, రాత్రి వేళలో వారిని పాఠ్యాంశాలను చదివి వినిపించుకోవాలని వారిని బాగా ఉత్తేజపరచి మంచి మార్కులు వచ్చే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. అనంతరం పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పాఠశాల ఉపాధ్యాయులను ఇలాంటి నియామ నిబంధనలను పాటించి విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్ళకు వచ్చి విద్యార్థులు ఏం చేస్తున్నారని, చదువుతున్నారా... లేదా.... అని వెంటాడడం ప్రతి రోజు ఒక విద్యార్థికి ఇంటికి వెళ్ళడం అంటే చాలా సంతోషకరమైన విషయమని, మేము మా పిల్లలను సక్రమంగా చదివిస్తామని వారు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వెంకటకృష్ణయ్య పదో తరగతికి వచ్చే పాఠాలు బోధించే విద్య ఉపాధ్యాయులను కొనియాడారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు వెంకటకృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. సమావేశంలో పాఠశాల కమిటీ చైర్మన్ బాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురంలో పశువులకు వైద్య సేవలు

పుత్తూరురూరల్, మార్చి 11 ప్రభాతవార్త:



వేసవి కాలంలో తప్పని సరిగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలని వీఎల్‌వో సరోజమ్మ సూచించారు. శనివారం మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో సర్పంచ్ విరిత దేవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండా కాలంలో దూడలకు, ఆవులకు తీవ్రమైన జ్వరం, నీరసం, కొద్దిపాటి ఎండకు రొప్పడం, చూడి పశువులు ఈసుకుపోవడం, ఎద్దుల్లో పని సామర్థ్యం తగ్గడంతో నష్టాలు జరుగుతాయని తెలిపారు. దూడల్లో మరణాలు తగ్గించి ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏహెచ్ఏ శశికళ, సురేష్, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు జనసేనానితో కాపు సంక్షేమసేన నేతల భేటీ!

-కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్

తిరుపతి ప్రెస్‌క్లబ్, మార్చి 11 ప్రభాతవార్త:

నేడు ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు కాపు సంక్షేమసేన వ్యవస్థాపక అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య ఆధ్వర్యంలో కాపు సంక్షేమసేన ప్రతినిధులు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌తో భేటీ కానున్నట్లు కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 14వ తేదీ మచిలీపట్నంలో జరిగే జనసేన 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పవన్‌కళ్యాణ్ పలు సమావేశాలు, సమీక్షల్లో పాల్గొంటున్న నేపథ్యంలో ఆయన ఆహ్వానం మేరకు కాపు సంక్షేమసేనతో పాటు, అనుబంధ విభాగాలతో కలిసి తాము భేటీ కానున్నట్లు ఆయన చెప్పారు. ఈ భేటీ ముఖ్య ఉద్దేశ్యం..కాపుల రిజర్వేషన్ల అంశం, అలాగే విద్య, ఉద్యోగ, ఉపాధి విషయంలో, అదేవిధంగా రానున్న 2024 ఎన్నికల్లో సీట్ల విషయంలో కాపులకు సముచిత స్థానం కల్పించే విషయాలపై చర్చించనున్నామన్నారు.

## వసతి గృహాల్లోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

-దుమ్మా కొడుతున్న వార్డెన్లపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

-ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ డిమాండ్

తిరుపతి ప్రెస్‌క్లబ్, మార్చి 11 ప్రభాతవార్త:



తిరుపతి జిల్లాలో వెనుకబడిన తరగతుల వసతి గృహాల్లోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, అలాగే హాస్టళ్లలో విధులకు హాజరవకుండా దుమ్మా కొడుతున్న వార్డెన్లపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ కో-కన్వీనర్ వివిఎస్.చైతన్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 64 హాస్టల్స్ ఉన్నాయన్నారు. నాయుడుపేట, తిరుపతి డివిజన్లలో ఏబిసిడబ్ల్యూఓ కింద ఉన్నటువంటి హాస్టళ్ల పరిస్థితి, అలాగే ఏబిసిడబ్ల్యూఓ, హెచ్‌డబ్ల్యూఓ లు విద్యార్థుల పట్ల ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరి బాధాకరమన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నుండి విద్యార్థులకు వస్తున్న అనేక వసతులు వారికి అందకపోవడం సిగ్గుచేటన్నారు. నెల రోజుల్లో పదవతరగతి పబ్లిక్ పరీక్షలు వస్తున్నా, హాస్టల్‌లో ఉన్న హెచ్‌డబ్ల్యూఓలు, ట్యూటర్లు ఉదయం, సాయంత్రం సమయాల్లో కూడా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. గూడూరు, నాయుడుపేట హాస్టళ్లలో ఉన్న విద్యార్థులు వాచ్‌మెన్‌లు లేక, సరైన వసతులు లేని కారణంగా ఇళ్లకు వెళ్లిపోయి, వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై ఉన్నతాధి కారులు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి విద్యార్థులకు తగు న్యాయం చేయాలని, దీనికి సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్‌బి రాష్ట్ర జిల్లా అధ్యక్షుడు సురేంద్ర, బివివైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా వెంకట్, శ్రావణ్, జాకీర్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి

తిరుపతి, మార్చి 11ప్రభాతవార్త:



టిటిడి ఉద్యోగులు, వారికుటుంబసభ్యులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరుతూ టిటిడి వినాయకనగర్ క్వార్టర్స్‌లో శనివారం ఉచిత దంతవైద్యశిబిరం జరిగింది. మేఘనా దంత వైద్యశాల, వినాయకనగర్ క్వార్టర్స్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం చేపట్టారు. డాక్టర్ ఎం.హేమాద్రి రోగులను, టిటిడి ఉద్యోగులు, వారి కుటుంబసభ్యుల దంతాలను పరీక్షించి, అవసరమైన సూచనలు చేశారు. మందులు, అవసరమైన సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి క్వార్టర్స్ నాయకులు గోల్కొండ వెంకటేశం, మురళి, మోహన్, చొక్కాలింగం, దయాకర్, శ్రీలక్ష్మి, సునీత, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీకాళహస్తిలో 144 సెక్షన్ అమలు

శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం నుంచి 13వ తేది సాయంత్రం 4గంటల వరకు 144 సెక్షన్ విధించినట్లు మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్ శనివారం వివరించారు. తిరుపతి జిల్లాలో శాసనమండలి గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయుల ఎంఎల్‌సి ఎన్నికలు జరగనున్నదృష్ట్యా ఎన్నికల నిబంధనల మేరకు 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. ఈ నిబంధనల మేరకు పట్టణమందు ప్రజలు గుంపులు గుంపులుగా ఉండరాదని పబ్లిక్ ప్రాంతాల్లో ఎటు వంటి సమావేశాలు నిర్వహించరాదని కమిషనర్ తెలిపారు. నిషేధం ఉన్నందువల్ల నియమావళిని అనుసరించాలని అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని బాలాజినాయక్ వివరించారు.

## గుండెపోటుతో కార్మికుడు మృతి

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 11 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం లోని రాచగున్నేరి వద్ద ఇసిఎల్‌లో పని చేస్తున్న కార్మికుడు గుండెపోటుతో మృతి చెందినట్లు సిఐ అజయ్‌కుమార్ శనివారం తెలిపారు. ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్‌కు చెందిన సుభాష్ చంద్రసింగ్ (55) గత కొంత కాలంగా పని చేస్తున్నాడు. ఆయన సంవత్సరాల క్రితం ఇక్కడ కాంట్రాక్టర్ ద్వారా పని చేస్తున్నాడు. శుక్రవారం చంద్రసింగ్‌కు గుండెపోటు వచ్చింది. అయితే ఆతన్ని ఆసుపత్రికి చేర్చే లోపల మృతి చెందినట్లు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి పోస్టు మార్టం కోసం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి శవాన్ని బంధువులకు అప్పగించారు.

# తిరుపతి డివిజన్

## వారపు సంత వేలం ..విశేష స్పందన

గణనీయంగా పెరిగిన పంచాయతీ ఆదాయం, డిఎల్‌పిఓ రూపరాణి

చంద్రగిరి, మార్చి 11 ప్రభాతవార్త:



వారపు సంత వేలం నిర్వహణలో ఔత్సాహికుల నుండి విశేష స్పందన లభించినట్లు డిఎల్‌పిఓ రూపరాణి తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం వారపు సంత ప్రైవేటు బస్టాండ్, జంతువధ శాల, మరుగుదొడ్లు, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్స్‌కు వేలం నిర్వహించారు. ఇందులో వారపు సంత గతంలో 19,55,000/-లు కాగాప్రస్తుతం 23,24,000/-లకు కె.సునీల్ దక్కించుకున్నారు. అదేవిధంగా ప్రైవేటు బస్టాండ్‌కు గతంలో రూ. 5,31,000/-లు కాగా ఈ ఏడాది 7,00,000/-లకు స్థానిక పాతపేటకు చెందిన యల్లయ్య సొంతం చేసుకున్నారు. ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌కు గతంలో రూ.37,200/-లు కాగా ప్రస్తుతం రూ.40,000/-లకు యం.నవీన్‌కుమార్ దక్కించుకున్నట్లు తెలిపారు. మరుగుదొడ్లుకు గతంలో రూ.6,700/-లకు దక్కించుకున్న ఎ.మునిశేఖర్ రెడ్డి, ఈ ఏడాది 7,700/-లు మాంసాహార దుకాణాలు గతంలో దక్కించుకున్న వారే ఈ ఏడాది రూ.1,09,500/-లకు దక్కించుకున్నారు. డిఎల్‌పిఓ పర్యవేక్షణలో పంచాయతీ సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి, ఈఓపిఆర్‌డి శశిరేఖ, సమక్షంలో ఈఓ మహేశ్వరయ్య (వేలం) నిర్వహించారు. ఈ వేలం ద్వారా రూ.5,41,800/-లు ఆదాయం లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, కార్యాలయ ఉద్యోగులు ఆదెమ్మ, లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధవంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు తహశీల్దార్ శిరీషా

చంద్రగిరి, మార్చి 11 ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించేందుకై అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తహశీల్దార్ శిరీషా తెలిపారు. స్థానిక (ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల) పోలింగ్ కేంద్రంలో ఆమె ఎంపిడిఓ రమేష్‌బాబు, సిఐ ఓబులేష్, ఎస్‌ఐలు వంశీధర్, హిమబింధు, రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడ 3 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ఇందులో టీచర్స్ 175 మంది ఓటర్లు, గ్రాడ్యుయేట్స్ 2200 ఓటర్లు నమోదైవున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగనీయక పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వంద శాతం పోలింగ్ పూర్తి చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తహశీల్దార్ వెంట డిప్యూటీ తహశీల్దార్ (భూసేకరణ) అమృత, పంచాయతీ ఈఓ మహేశ్వరయ్య, విఆర్‌ఓలు అశోక్‌కుమార్, విష్ణువర్ధన్, హరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వినిపించేందుకు చక్కటి వేధిక మీడియా కేంద్రం

రామచంద్రాపురం, మార్చి 11 ప్రభాతవార్త:



ప్రజలు తమ సమస్యలను అధికారులకు వినిపించడానికి మీడియా కేంద్రం చక్కటి వేదికగా ఉపయోగ పడగలదన్నారు. శనివారం మీడియా కేంద్రంలో కేంద్ర సహకారం, రాష్ట్ర ప్రభుత్వ అసత్య ప్రచారం పేరిట బిజెపి నాయకులు పుస్తకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రదాన మంత్రి నరేంద్రమోడీ నిరుద్యోగ నిర్మూలనకు స్టాండప్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రం రాష్ట్రానికి వివిధ పథకాల ద్వారా నిధులు మంజూరు చేస్తున్న ప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను సొంత పథకాలకు మళ్ళిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మునిబాబు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం ప్రసాద్, ఓబిసి జిల్లా కార్యదర్శి మునెయ్య, మండల ఉపాధ్యక్షులు డి.శివశంకర్ రెడ్డి, శివ, స్వచ్ఛభారత్ శివశంకర్ రెడ్డి, నాయకుడు చాముండేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ సీనియర్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి రోజా

నగరి, మార్చి 11 ప్రభాతవార్త:



వైసీపీ సీనియర్ నాయకుల కుటుంబాలను శనివారం మంత్రి రోజా పరామర్శించారు. నగరి మున్సిపాలిటీ ఏకాంబరకుప్పంలో నివాసం ఉంటున్న వైసీపీ సీనియర్ దయాళన్ మొదలియార్, ఆర్.ఎస్.తులసి మొదలియార్, అలాగే ఎం.ఎం.రాజా మొదలియార్, కృష్ణమూర్తి మొదలియాం, మోహన్ మొదలియార్‌ల ఇంటికి వెళ్లి కుటుంబాన్ని మంత్రి రోజా పరామర్శించారు. ఆమెతోపాటు నగరి మున్సిపల్ చైర్మన్, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, నాయకుల, కార్యకర్తలు ఉన్నారు.

## టీడీపీ అభ్యర్థులను గెలిపించండి

వడమాలపేట, మార్చి 11 ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని చిత్తూరు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి లక్ష్మీప్రసన్న కోరారు. శనివారం సాయంత్రం వడమాల గ్రామంలో విశ్వవాణి స్కూలులో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి కంచర్ల శ్రీకాంత్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శోభనాద్రి యాదవ్, చిత్తూరు పార్లమెంట్ వాణిజ్య విభాగ కార్య నిర్వాహక కార్యదర్శి గురునాథంశెట్టి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

తిరుపతి (క్రీడా), మార్చి 11, ప్రభాతవార్త



ఎల్‌బిసి రోడ్‌లోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో శనివారం ఉదయం విశ్రాంత ఉద్యోగుల సంఘం తిరుపతి నగర శాఖ ఆధ్వర్యంలో మహిళా విశ్రాంత ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నగర శాఖ అధ్యక్షులు కెఆర్ శంకర్ ఆధ్వర్యంలో నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా సంఘంలోని మహిళా విశ్రాంత ఉద్యోగులకు శాలువా పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. అధ్యక్షులు కెఆర్ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వంలో బహుకాలం సర్వీసు చేసి విశ్రాంతి పొందిన మహిళా ఉద్యోగులను సన్మానించుకోవడం తమకు ఆనందదాయకంగా ఉందని అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశం శెట్టి మాట్లాడుతూ 1911లో మార్చి 8వ తేదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని పలు దేశాలు నిర్ణయించాయని ఈ ఏడాది11వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించుకుంటున్నారని పేర్కొన్నారు. సంఘంలోని పలువురు నాయకులు టి. గోపాల్ సిద్దయ్య, మునికృష్ణయ్య, రమణ, భాష, రఘునాధ్ రెడ్డి, ఎర్రమ రెడ్డి తదితరులు సమాజంలోమహిళల పాత్రను మహిళా శక్తిని కొనియాడారు. సన్మానం పొందిన వారిలో విశ్రాంతి మహిళా ఉద్యోగులు బి. వెంకటలక్ష్మి, బి. నీరజ, ఏ కస్తూరి, వి. వత్సల, నవనీతమ్మ, కెవిన్ భాగ్యలక్ష్మి, టి. జయలక్ష్మి, ఎస్. మెహ్రూన్నిబీ, వైస్ ఝాన్సీ రాణి, కె. లలిత, నిర్మల జయకుమారి, కళావతి, అరుణకుమారి, సుగుణ, కృపావరమ్మా, బి. పార్వతి, పిఎస్ మమత, ఎల్ వసంత, రమణకుమారి తదితరులు ఉన్నారు.

## యువతి, యువకులకు ఉపాధి కల్పనే టీడీపీ లక్ష్యం

కేవీబీ పురం, మార్చి 11 ప్రభాతవార్త:

రాష్ట్రంలో యువతి, యువకులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని సత్యవేడు నియోజకవర్గ బాధ్యురాలు హెలెన్ అన్నారు. కేవీబీ పురం మండలంలోని ఒళ్లూరు, పాతపాళెం గ్రామాల్లోని పట్టభద్రులను క్లస్టర్ ఇన్‌చార్జి మునస్వామి యాదవ్ ఆధ్వర్యంలో పట్టభద్రులను కలసి తెలుగుదేశం పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా హెలెన్ మాట్లాడుతూ పట్టభద్రులకు న్యాయం జరగాలంటే టీడీపీ అభ్యర్థిని గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పాతపాళెం గ్రామంలోని మునిచంద్ర తండ్రి అనారోగ్యంతో మంచానికే పరిమితం కావడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఒళ్లూరు సర్పంచ్ సురేష్ చౌదరి, గ్రామ కమిటీ అధ్యక్షులు బాబుశెట్టి, పాతపాళెం గ్రామ కమిటీ అధ్యక్షులు నాగరాజా, మాజీ సురుటుపల్లి బోర్డు మెంబరు వీర రాఘవులు యాదవ్, గోపి, రామచంద్రయ్య, చంద్రశేఖర్, మునిచంద్రబాబు, చిరంజీవి, పద్మానభం, బాలు, రవి, ముని ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు - ఎస్ఐ

కేవీబీ పురం, మార్చి 11 ప్రభాతవార్త:

ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సునీల్ హెచ్చరించారు. ఈనెల13వ తేదీ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో మండలంలోపోలీసులు ఆంక్షలు విధించారు. పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల పాటు 144 సెక్షన్‌అమలుచేయాలనికేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈ మేరకు శనివారం సాయంత్రం 4 నుంచి సోమవారం సాయంత్రం 4 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని స్థానిక ఎస్ఐ తెలిపారు. సజావుగాఎన్నికలు నిర్వహించేందుకురాజకీయపార్టీలు, ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా సంకట హర చతుర్థి

**పుత్తూరురూరల్, మార్చి 11 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలోని బెస్తవీధిలో వెలసి ఉన్న శ్రీ తరుణ గణపతి ఆలయంలో ఆదివారం సంకటహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయంలో మూల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అలాగే ఆలయంలోని పరివార దేవతలైన సూర్య భగవానుడు సుబ్రహ్మణ్యస్వామికి కూడా అభిషేకాలు, అలంకరణలు చేశారు. సాయంత్రం గణపతి హోమం కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, తొర్రూరు గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో అభిషేకాలు, అలంకరణలు చేశారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. భక్తులు స్వామివారికి కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

# మార్చి 15 నుండి ఏప్రిల్ 4వరకు ఇంటర్ పరీక్షలు

**-ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు -కలెక్టర్ వెంకట రమణారెడ్డి -పరీక్షలకు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు : ఎస్పీ పరమేశ్వరరెడ్డి**



తిరుపతిరూరల్, మార్చి11 ప్రభాతవార్త: మార్చి 15 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఇంటర్మీడియట్ జరగనున్నాయని, పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని కలెక్టర్ వెంకట రమణారెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వాహణ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి అమరావతి నుండి వర్చువల్ విధానంలో శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష నిర్వహించి, పలు సూచనలు చేసారు. వీడియో కాన్ఫరేన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలకు 58750 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఏప్రిల్ 3నుండి ఏప్రిల్ 18 వరకు పదోవ తరగతి పరీక్షలు జరగనున్నాయని, 28412 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, పరీక్షల నిర్వాహణ జరపాలని ప్రాంతీయ ఇంటర్మీడియట్ అధికారి జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండోవ సంవత్సర పరీక్షల నిర్వాహణ ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని, 9గంటలు దాటిన తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్.ఐ.ఓ కార్యాలయంలో జిల్లా ఇంటర్మీడియట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, అందులో రెవెన్యూ, పోలీసు, విద్యాశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించాల న్నారు. పదోవ తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు ఉంటుందని, 9:30గంటల దాటిన తర్వాత విద్యార్థులకు పరీక్షకు అనుమతి ఉండదని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల న్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తగినంత పోలీసు బందోబస్త్ ఏర్పాటు, పరీక్షా కేంద్రాలకు తగినన్ని బస్సుల సౌకర్యం, పరీక్షా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత శాఖలు చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు, జిరాక్స్ సెంటర్లు మూసివేయాలన్నారు. తగినన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు ఉండాలని ఆదేశించారు. ఇన్విజలేటర్లు వైద్య సిబ్బందితో సహా ఎవరికి కూడా మొబైల్స్ ఫోన్స్ పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. ఎస్పీ పరమేశ్వరరెడ్డి పరీక్షా కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లో మొబైల్స్, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, బ్లూ టూత్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని, పోలీసు సిబ్బంది, అధికారులు ముందుగా చెకింగ్ చేయాలని సూచించారు. తగినంత మంది పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులను పరీక్షల విధులకు నియమిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ రమేష్, డిఇఓ శేఖర్, పోలీసు అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు ఏర్పాట్లు పూర్తి

**- 3.81 లక్షల ఓటర్లకు 453 పోలింగ్ కేంద్రాలు**
**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 255**

చిత్తూరు, మార్చి11 ప్రభాతవార్త: ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంకు సోమవారం జరుగనున్న ఎన్నికల పోలింగ్ పక్కాగా నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉమ్మడి ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో 3,81,181 మంది ఓటర్లు వుండగా ఇందులో 2,45,866 పురుష ఓటర్లు, 1,35,284 మహిళా ఓటర్లు, 31 ఇతర ఓటర్లు వున్నారు. ఈ ఎన్నికల కోసం 453 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా ఇందులో 255 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలుగా అధికారులు గుర్తించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేయడానికి 17 డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. పోలింగ్‌కు 2,596 బ్యాలెట్ బాక్సులను ఉపయోగిస్తున్నారు. ఈ ఎన్నికల పోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వర్తించి పూర్తి చేయడానికి 2,180మంది పిఓలు, ఎపిఓలు, ఓపిఓలు నియమితులయ్యారు. క్షేత్ర స్థాయిలో ఇప్పటికే ఓటర్లకు 90 శాతం మేరకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేసి పూర్తి చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈ నెల 16వ తేదీన చిత్తూరు ఆర్‌విఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగనుంది. ఇక్కడ ఓట్ల లెక్కింపు కోసం అధికారులు 40 టేబుళ్ళను సిద్ధం చేశారు.

**చిత్తూరు జిల్లా పరిధిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు :**

ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంకు సంబంధించి సోమవారం జరిగే ఎన్నికల పోలింగ్‌లో చిత్తూరు జిల్లా పరిధిలో 54,152 మంది పట్టభద్రుల ఓటర్లు పాల్గొననున్నారు. ఇందులో 35,189 మంది పురుష ఓటర్లు కాగా 18,960 మహిళా ఓటర్లు, 3 ఇతర ఓటర్లు వున్నారు. ఈ ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో మొత్తం 69 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే అందులో 41 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలుగా అధికారులు గుర్తించారు. జిల్లాలో జరిగి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు 287 బ్యాలెట్ బాక్స్‌లు వినియోగించనున్నారు.

## జిల్లా స్థాయి అబ్‌కాస్ పరీక్షలో రెండవ స్థానంలో దస్కూల్



శ్రీకాళహస్తి,మార్చి 11 ప్రభాత వార్త : శ్రీకాళహస్తిలోని దస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలతో జిల్లాస్థాయి అబాకస్ పోటీల్లో పాఠశాల పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేశారు. ఈ మేరకు శనివారం పాఠశాలలో విద్యార్థులను మేనేజ్‌మెంట్ ప్రశంసించింది. తిరుపతిలో జరిగిన వేదిక్, అబాకస్ మాస్ పోటీల్లో దస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో రెండ స్థానంలో నిలిచారు. తిరుపతిజిల్లా స్థాయిలో సుమారు 400మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తికి చెందిన ద స్కూల్ నుంచి ఏడుగురు పాల్గొన్నారు. వారిలో ఆరవ తరగతి విద్యార్థి మహమ్మద్ ఆయాన్ రెండవ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయులు పి.విశాల తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత విద్యలో రాణించాలంటే ప్రాథమిక దశలో గణితంపై పట్టు ఉండాలన్నారు. ఈ క్రమంలో తమ పాఠశాల నందు గత కొన్ని సంవత్సరాలుగా వేదిక్, అభాకస్ గణితం నందు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు ఉన్నత విద్య పట్టుకోసం సైన్స్, గణితం వేదిక్, అబాకస్ లాంటి పాఠ్యాంశాలను రోజు వారి తరగతుల వారిగా శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. అనంతరం జిల్లా స్థాయిలో పాల్గొని పాఠశాల పేరును ఇనుమడింపజేసిన విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

**-అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్**



తొట్టంబేడు, మార్చి 11 ప్రభాతవార్త : ఎంఎల్‌సి, పట్టభద్రుల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డికె.బాలాజి అధికారులను ఆదేశించారు. శనివారం బైపాస్ రోడ్డులో ఉన్న స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటుచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి అన్ని సూచనలు, ఆదేశాలు ఇచ్చారా?లేదా? అని తెలుసుకున్నారు. తూర్పురాయలసీమ పట్టభద్రులు, ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లోని 8మండలాలైన శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కెవిబిపురం, నాగలాపురం, పిచ్చాటూరు, రేణిగుంట, నారాయణవనం మండలాల్లో మొత్తం 25 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 15030 మంది పట్టభద్రుల ఓటర్లు, 811మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో మొత్తం 6 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు, 1 టీచర్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో తెలుగుగంగ కాలనీలోని సరస్వతీబాయి మున్సిపల్ పాఠశాలలో 1, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 3 పట్టభద్రుల ఓటర్లు పోలింగ్ కేంద్రాలు, 1 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, కొత్తపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో 2 పట్టభద్రుల ఓటరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం ఆర్డీవోతో కలసి బ్యాలెట్ బాక్సులను పరిశీలించారు. స్కిట్ కళాశాల నుంచే పోలింగ్ సిబ్బందికి నేడు పంపిణీచేయనున్నా మన్నారు. దొంగ ఓట్లు నమోదుపై తీసుకుంటున్న చర్యలపై పాత్రికేయులు ప్రశ్నించగా తమకు వచ్చిన ఫిర్యాదులపై ఎన్నికల కమిషన్‌కు నివేదికను పంపామని దీనిపై ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు ఆర్డీవోరామారావు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు తహశీల్దార్లు జరీనా, సుధీర్‌రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు..డిఎస్పి**

పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని శ్రీకాళహస్తి సబ్‌డివిజన్ డిఎస్పి ధర్మవరపు విశ్వనాథ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 1సిఐ, 1ఎస్ఐ, ప్రతిరూట్‌కు ఎస్ఐ 1, ఇద్దరు కానిస్టేబుళ్ళు, ట్రైకింగ్ ఫోర్సుకు 1 సిఐ ఇన్‌ఛార్జి, స్పెషల్‌పార్టీకి 1సిఐలను నియమించామని ఎన్నికల అధికారులు ఇచ్చిన పెన్నుతోనే అధికారులు సూచించిన విధంగా ఓటు వేయాలన్నారు. ద్విచక్ర వాహనాలు 100మీటర్ల దూరంలో ఉంచాలని, ఓటర్లుకు పోలింగ్ కేంద్రంలో సెల్‌ఫోన్లు, పెన్నులు, ఎలాంటి ఇంకుబాటిళ్ళకు అనుమతి లేదని ప్రతి ఒక్కరిని తనిఖీచేసిన తర్వాతనే అనుమతిస్తామన్నారు.

## నేనెవరికీ పోటీ కాదు .. నాకెవరితోనూ పోలిక లేదు.

**-టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని బహిరంగ లేఖ**

చంద్రగిరి, మార్చి 11 ప్రభాతవార్త: నేను ఎవరికీ పోటీ కాదు, నాతో ఎవరికీ పోలిక లేదు అంటూ శనివారం పులివర్తి నాని బహిరంగ లేఖ వ్రాశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో తాను ఎటువంటి అధికారిక పదవులు అనుభవించి లేదన్నారు. నాపై నమ్మకంతో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చంద్రగిరి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. చంద్రగిరిలో జరుగుతున్న పరిణామాలనే నారా లోకేష్ ప్రజలకు వివరించినట్లు ఉదహరించారు. నియోజకవర్గంలో ఒక పరిశ్రమ, కంపెనీ, ఉన్నత విద్యా సంస్థ వంటివి ఏర్పాటు చేయలేదని ప్రశ్నించడం జరిగిందన్నారు. నాకు ఎవరిపైనా వ్యక్తిగత కోపం, ద్వేషం లేదన్నారు. నియోజకవర్గ ప్రజల పట్ల బాధ్యత మాత్రమే కలిగివున్నట్లు పేర్కొన్నారు. నన్ను గెలిపిస్తే ఏమి చేస్తామనే విషయాలను నారా లోకేష్ ప్రజలకు వివరించినట్లు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు తెలివైన వారన్న ఆయన నిజానిజాలు ఏమిటన్నది ప్రజలకు తెలుసు నాని అన్నారు.

## ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంకు ఘనస్వాగతం



రేణిగుంట, మార్చి 11 ప్రభాతవార్త: ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంకు శనివారం గుత్తివారిపల్లి గ్రామంలో ఘన స్వాగతం లభించింది. ఎమ్మెల్సీ తరువాత మొట్ట మొదటి సారి రేణిగుంట మండలం గుత్తివారిపల్లి గ్రామానికి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం వచ్చారు. గ్రామస్థులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి లాంటి గొప్ప మనిషి ముఖ్యమంత్రి కావడం అదృష్టమన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ఆయన తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలు హర్షనీయమన్నారు. అభివృద్ధి విషయంలో రాజీలేని పోరాటం చేస్తున్నా రన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న బియ్యపు మధుసూదన్‌రెడ్డి అభినందనీయులు అన్నారు. స్వాగతం పలికిన వారిలో కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ గణేష్‌రెడ్డి, గ్రామస్థులు, వైసీపీ నేతలు లోకనాథరెడ్డి, తిరుమలరెడ్డి, మునిరెడ్డి, చీరాల రెడ్డి, దేవారెడ్డి, మునిరెడ్డి, హరికృష్ణారెడ్డి, కుమార్, ఢిల్లీరెడ్డి, వెంకట్రామరెడ్డి, గుత్తివారిపల్లి ఉప సర్పంచ్ శ్రీహరి, గొల్లపల్లి గురవరాజులు, ఎం.బాబు, చెంగల్రాయులరెడ్డిలు ఉన్నారు.

## పోక్సో చట్టం కింద కేసు నమోదు!

పుత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త : పట్టణంలోని లక్ష్మీనగర్ కాలనీకి చెందిన మైనర్ బాలికను నమ్మించి మోసం చేసినందుకు ఒక యువకుడిపై పోక్సో చట్టం కింద శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. గత నెల 22వ తేదీన ఇంటర్ చదువుతున్న కాలనీకి చెందిన బాలిక కనిపించడం లేదని ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం బాలిక తిరిగి వచ్చింది. అయితే బాలిక గర్భవతి అని తెలియడంతో కాళహస్తికి చెందిన మిథున్ (22) పై ఐపిసి సెక్షన్ 376తో పాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్టు సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

## కాణిపాకంలో పోటెత్తిన భక్తుల రద్దీ

కాణిపాకం, మార్చి 11 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయం శనివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. శనివారం సంకటహర చతుర్థి కావడంతో విఘ్ననాధుడైన గణనాధుని దర్శనార్థం భక్తులు అనూహ్యంగా తరలివచ్చారు. దీనికి తోడు శనివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి. రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు



## సూళ్లూరుపేటలో జిల్లా కలెక్టర్



సూళ్లూరుపేట, మార్చి 11 ప్రభాతవార్త : పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి నిర్వహిస్తున్న ప్రక్రియలో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి శనివారం స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు, స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిసీడింగ్ అధికారులు చెక్‌లిస్ట్ ఆధారంగా సూచించిన దాదాపు 43 రకాల వస్తువులను తప్పనిసరిగా డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పంపిణీ జరిగేలా చూడాలని కోరారు. కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు, లైటింగ్, మంచినీరు, మరుగుదొడ్లు, బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. సూళ్లూరుపేట నియోజకవర్గం లోని 25 పోలింగ్ కేంద్రాలలో ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి పిఓలు, ఎపిఓలకు నిర్వహించిన రెండురోజుల శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయని, ప్రిసీడింగ్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ సామగ్రిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలీసు బందోబస్తు మధ్య సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలించాలని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసి ఉన్నారని, సమస్యాత్మక గ్రామాల్లో అదనపు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఉన్నామని చెప్పారు. ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రముని, తహశీల్దార్ కె.రవికుమార్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం !!



కుప్పం, మార్చి 11 ప్రభాతవార్త : వారంతా పదమూడు ఏళ్ల క్రితం డిగ్రీ చదివిన విద్యార్థులు.. వివిధ రంగాల్లో స్థిరపడ్డారు.. అయితే వీరంతా ఓ చోటకు చేరి తమ పాత కొత్త అనుభూతులు, తమ స్థితిగతుల గురించి చర్చించుకుని పాత స్నేహితులతో కలసేందుకు కుప్పం డిగ్రీ కాలేజ్ వేదికగా మారింది. శనివారం కుప్పం డిగ్రీ కాలేజ్‌లో 2010 సం॥లో తొలిసారిగా డిగ్రీ చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్, వైస్ ఛైర్మన్ సాగర్ రాజ్‌లు పూర్వ విద్యార్థులను అభినందించారు. కళాశాలలో విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే కార్యక్రమాలు తమ ఉన్నతికి దోహదపడ్డాయని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. తమకు విద్యను అందించిన అధ్యాపకులు, కళాశాల యాజమాన్యంకు ధన్యవాదాలు తెలిపారు. ప్రిన్సిపాల్ సుధారాణి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో శాస్త్రసోక్తంగా సంకటహర గణపతివ్రతం



కాణిపాకం, మార్చి 11 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో శనివారం సంకటహర గణపతివ్రతంను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతినెలా పౌర్ణమి అనంతరం సంకష్టహర చతుర్థి రోజున ఈవ్రతంను నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు దేవస్థానం ఆస్థాన మండపంలో అర్చకులు ఈ వ్రతాన్ని నిర్వహించారు. ఆలయం నుండి సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవ మూర్తులను మంగళవాయిద్యాల నడుమ ఆస్తాన మండపంకు తీసుకువచ్చి వుంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చకులు వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు, సాయంత్రం 5 గంటలకు రెండు దఫాలుగా ఈవ్రతాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదములను అందజేశారు. సంకటహర చతుర్థి వ్రతం నిర్వహించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలిరావడంతో ఆస్థాన మండపం కిక్కిరిసింది. దీనితో ఆలయ అధికారులు, సిబ్బంది భక్తులకు కావలసిన ఏర్పాట్లు చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకటేశు, అర్చకులు, వేదపండితులు, వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఎండుతున్న మొక్కలు



తిరుపతిరూరల్, మార్చి11 ప్రభాతవార్త: తిరుపతి కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు ఎండుతున్న సిబ్బంది పట్టించుకోవడం లేదు. కలెక్టరేట్ ఆవరణలో కుండీలలో ఏర్పాటు చేసి మొక్కలు నీళ్ళు లేక ఎండుతున్నాయి. కలెక్టరేట్ ఆవరణ ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పడానికి కుండీలలో వివిధ రకాల మొక్కలను పెంచుతున్నారు. ఎండల నేపథ్యంలో మొక్కలకు నీళ్ళు అందకపోవడంతో ఎండుతున్నాయి. సిబ్బంది స్పందించి మొక్కలకు నీరు పోసి, పచ్చదనాన్ని పెంచాల్సి ఉంది.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు వివరాలు

**- 27,694 మంది ఓటర్లకు 176 పోలింగ్ కేంద్రాలు**

చిత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త: ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 27,694 మంది ఓటర్లు వుండగా ఇందుకోసం 176 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో 16,825 మంది పురుష ఓటర్లు, 10,869 మంది మహిళా ఓటర్లు వున్నారు. అలాగే వున్న 176 పోలింగ్ కేంద్రాల్లో 65 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి అక్కడ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది పోలింగ్ సామాగ్రిని తీసుకెళ్ళడానికి 17 డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. అలాగే ఈ ఎన్నికల పోలింగ్‌లో 195 బ్యాలెట్ బాక్స్‌లను వినియోగించనున్నారు. పోలింగ్ విధులు నిర్వర్తించడానికి 423 మంది పిఓలు, ఎపిఓలు, ఓపిఓలను అధికారులు నియమించారు. ఈ నెల 16వ తేదీ చిత్తూరు ఆర్‌విఎస్ లా కళాశాలలో ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఇందుకోసం 14 టేబుళ్ళు ఏర్పాటు చేశారు.

**చిత్తూరు జిల్లా పరిధిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు:**

ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి చిత్తూరు జిల్లా పరిధిలో మొత్తం 3,887 ఓట్లు వున్నాయి. ఇందులో పురుషుల ఓట్లు 2,341, మహిళల ఓట్లు 1,546 వున్నాయి. ఇందుకోసం 31 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలుగా 7 కేంద్రాలను గుర్తించి అక్కడ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల పోలింగ్ కోసం 40 బ్యాలెట్ బాక్సులను వినియోగించనున్నారు. పోలింగ్ విధులు నిర్వర్తించడానికి 452 మంది పిఓలు, ఎపిఓలు, ఓపిఓలు నియమితులయ్యారు.

## చంద్రగిరిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు



చంద్రగిరి, మార్చి 11 ప్రభాతవార్త: బిజెపి సీనియర్ నాయకుడు, చంద్రగిరి మాజీ సర్పంచ్ ముని గంగిరెడ్డి నివాసానికి శనివారం సాయంత్రం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు విచ్చేశారు. భారతీయ జనతా పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడుగా, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి విశిష్ట సేవలందిస్తున్న మునిగంగిరెడ్డి నివాసానికి రాష్ట్ర అధ్యక్షుడు రావడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధ్యక్షుడి రాకను పురస్కరించుకుని మునిగంగి రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుబ్రమణ్యం యాదవ్, తిరుపతి జిల్లా ఆఫీస్ ఇన్‌చార్జ్ కె.వెంకటముని, మండల అధ్యక్షుడు దొరస్వామి, ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తిరుపతి జిల్లాకు ప్రచార నిమిత్తం విచ్చేసిన ఆయన ఎమ్మెల్సీ అభ్యర్థి దయాకర్ రెడ్డి, బిజెపి చిత్తూరు జిల్లా ఇన్‌చార్జ్ కోలా ఆనంద్‌లతో కలసి మునిగంగిరెడ్డి నివాసానికి చేరుకుని కొంత సమయం పార్టీ నాయకులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత తీవ్ర స్థాయిలో వున్నందున ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల గెలుపు తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రామూర్తి, నరేష్, తిలక్, లక్ష్మి, నాగభూషణం, బాలాచ్చారి, తదితరులు పాల్గొన్నారు.

## తిరుచ్చిపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు



చంద్రగిరి, మార్చి 11 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసయున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారు శ్రీదేవి భూదేవి సమేతుడై తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరించారు. ఇందులో భాగంగా శనివారం ఆలయ అర్చకులు స్వామి వారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింప జేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గురుమూర్తి, సూపరింటెండెంట్ టి.వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, అర్చకులు డి.వి.వి. మురళీకృష్ణమాచార్యులు, సంతాన కృష్ణన్, ఉదయ్‌తేజ, తిరువెంగడం స్వామి, కుర్మా స్వామి, విజిలెన్స్ జమెదర్ మంకు చిరంజీవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు టిడిపి హయంలోనే ఆగింది

**-జిల్లా వైసిపి అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి**



వెంకటగిరి మార్చి11 ప్రభాతవార్త : పోలవరం ప్రాజెక్టు తెలుగు దేశం ప్రభుత్వంలోనే ఆగిందని వైసిపి నియోజకవర్గ సన్వయకర్త, జిల్లా పార్టీ అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన నివాస గృహంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీరరాజు పోలవరం ప్రాజెక్టు పనులను వైసిపి ప్రభుత్వం పూర్తి చేయలేక పోయిందని ఆరోపించడం అర్థ రహితం అన్నారు. ఆ ప్రాజెక్టు ఎందుకు ఆగిందో తెలుసు కోకుండా ఆరోపించడం సరికాదన్నారు. వైసిపి ప్రభుత్వంలో పనులను వేగవతం చేసినట్లు తెలిపారు. సోమశిల-స్వర్ణముఖి కాలువ పనులను కూడ పూర్తి చేయలేదని చెప్పం సరికాదన్నారు. అటవీశాఖ అనుమతులు లేక ఆగిందని తెలిపారు. ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి ఏమి తెలియ కుండా ఆరోపించడం సరికాదన్నారు, ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి బలపరిన అభ్యర్థులు శ్యాంప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిల గెలుపుకు కృషిచేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు, నిరుద్యోగుల సమస్యలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిష్కరిస్తారని తెలిపారు. మూడు రాజధానులే ప్రభుత్వ అజండా అని తెలినపారు. సిఎం జగమోహన్‌రెడ్డి పరిపాలన చూసి రిలయన్స్ అదినేత ముకేష్ అంబాని నలాంటి దిగ్గం కంపెనీల ఏర్పాటుకు వచ్చినట్లు తెలిపారు. అనేక మంది బడా పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చినట్లు తెలిపారు. కాగా 2024 స ంవత్సరంలో మరలా వైసిపినే అధికారంలోకి వుందన్నారు. మాట్లాడుతూ 175 నియోజవర్గాలో వైసిపి విజయం సాదిస్తుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాల సాగిస్తున్నట్లు తెలిపారు. సిఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో అమలు కావడంలేదన్నారు. సమావేశంలో పద్మసాలే కార్పోరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు నెమ్మళ్ళపూడి సురేష్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, పోలేరమ్మ ట్రస్టుబోర్డు మాటి చైర్మన్ పి ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్స్‌లు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయం సంకటహర చతుర్థశి పూజలు



శ్రీకాళహస్తి,మార్చి 11 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం ఉదయం అంజంజి వినాయక ఆలయం వద్ద స్థానిక ఆచారం మేరకు సంప్రదాయం మేరకు 'సంకటహర చతుర్థశి' పూజలను నిర్వహిం చారు. ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఇక్కడ రాజకీయ నాయకులు ఎన్నికల ప్రచారానికి ముందు దర్శించుకోవటం ఆనవాయితి. అంతటి మహిమాన్వితమైన ఆలయం వద్ద ప్రతి సంకటహర చతుర్థశి సందర్భంగా హోమాలు, పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం ఆలయానికి చెందిన ఎస్ఎంకె శ్రీనివాసులు గురుకుల్ సారథ్యంలో ఆలయం ఎదురుగా హోమం నిర్వహించారు. ఆయనకు సహాకులుగా గోవిందస్వామి వ్యవహారించారు. ఏర్పాట్లను దఫేదార్ రాజాపర్యవేక్షించారు. హోమాలు, కలశం నిర్వహించి హోమాల తరువాత కలశం నీటితో అంజంజి వినాయకునికి అభిషేకించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక, స్థానికేతర భక్తులు పాల్గొన్నారు.